రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.32 (మంగళవారం సాయంత్రం) సహర్ : 5.00 (బుధవారం ఉదయం)

ఎవరైతే ఇతరుల పట్ల ప్రేమ కరుణ, జాలి చూపరో అలాంటి వారిని అల్లాహ్ కరుణించడు..



మద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రాజేష్ చంద్ర

రాష్ట్ర సరిహద్దుల్లో సిబ్బంది
అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర
- పలు పోలీసుస్టేషన్ల తనిఖీలు

మద్నూర్, మార్చి17(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర సరిహద్దులో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. సోమవారం మద్నూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. మద్నూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక గ్రామాలు, సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర పోలీస్‌స్టేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్ర పోలీసులతో సత్సంబంధాలు కలిగిఉండాలని ఎప్పటికప్పుడు అక్కడి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. సరిహద్దు గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, పెండింగ్ కేసులను పరిష్కరించాలని అన్నారు. మద్నూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రైమ్ వివరాలపై ఆరాతీశారు. సీసీకెమెరాల పరితీరును పరిశీలించారు. అనంతరం జాతీయరహదారి 161పై ప్రమాదాలు జరిగేస్థలాన్ని పరిశీలించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పెట్రోలింగ్ వాహనం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయనవెంట బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, బిచ్కుంద సీఐ నరేష్, ఎస్సై విజయ్‌కొండ ఉన్నారు.

జుక్కల్ పోలీసుస్టేషన్ పరిశీలన

జుక్కల్: జుక్కల్‌లోని మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఇక్కడి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం జుక్కల్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. పోలీసుసిబ్బంది సివిల్ తగాదాల్లో తలదూర్చొద్దని చెప్పారు. కార్యక్రమంలో బిచ్కుంద సీఐ నరేష్, జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై ప్రతీఒక్కరికి అవగాహన ఉండాలి

నిజాంసాగర్: ప్రతీఒక్కరికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను (తరువాయి 8వ పేజీలో..)

- ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులకు పరిష్కారం కరువు
- నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా జరగని న్యాయం
- పెండింగ్‌లోనే 568 వినతులు
- శాఖల మధ్య సమన్వయలోపం
- అధికారుల తీరుపై ప్రజల మండిపాటు



ప్రజావాణి ఫిర్యాదులకు..
పరిష్కారమేది?

కామారెడ్డి/కామారెడ్డిటౌన్, మార్చి17 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ప్రజావాణి ఆశించినమేర ఫలితాలు ఇవ్వడం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదు చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదు. రోజుల తరబడి కలెక్టరేట్‌కు వచ్చి నేరుగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటున్న పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదు. తమ గోడు వెల్లబోసుకునేందుకు జిల్లానలుమూలల నుంచి ప్రతీ సోమవారం కలెక్టరేట్‌కు తరలివస్తుంటారు. బాధితులు వినతిపత్రాలు అందిస్తే అవి చిత్తుకాగితాలకే పరిమితం అవుతున్నాయి. కాళ్లు అరిగేలా తిరిగిన పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 25 మండలాలు ఉండగా ప్రతీ మండలంలో నూ భూసమస్యలు పేరుకుపోతున్నాయి. ప్రతీ గ్రీవెన్‌సెల్‌లో వచ్చే దరఖాస్తులు ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. తమ సమస్యలను పరిష్కారించాలని ప్రజలు పదులసార్లు కలెక్టర్ కార్యాలయం గడప తొక్కినా ఫలితం లేదని బాధితులు వాపోతున్నారు.

• పెండింగ్‌లో దరఖాస్తులు

ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గత సంవత్సర కాలంలో ఇప్పటివరకు ప్రజావాణికి 3,860 వినతులు వచ్చాయి. ఇందులో 3,292 ఫిర్యాదులను ఆయా శాఖలకు గ్రీవెన్స్ నుంచి బదిలీ చేయగా ఇందులో కొన్నింటినే పరిష్కరించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 568 ఫిర్యాదులు పెండింగ్‌లోనే ఉన్నట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. ప్రజావాణిలో ఎక్కువగా భూములకు సంబంధించి సమస్యలు ఫిర్యాదులుగా వస్తున్నాయి. గత ప్రభుత్వహయాంలో ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్‌లో భూముల వివరాలు తప్పుగా నమోదుకావడం, పట్టా పాసుపుస్తకాలు అందకపోవడంపై బాధితులు ప్రతీ ప్రజావాణిలో ఫిర్యాదులు వస్తూనే ఉన్నారు. అలాగే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ప్రతీ సోమవారం గ్రీవెన్స్‌లో భూములకు సంబంధించినవి 30 ఫిర్యాదులు వస్తున్నట్లు తెలుస్తోంది. అవి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

• కానరాని అధికారుల సమావేశాలు

జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి సమీక్ష సమావేశాలు కానరావడం లేదు. గతంలో వివిధ శాఖలకు సంబంధించి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ సమావేశాలు నిర్వహించేవారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హజరయేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితికి భిన్నంగా మారింది. సమస్యలపై సమీక్షలు కొరడ్డాయి. ప్రజాప్రతినిధులు కార్యాలయంవైపు కన్నెతి చూడడంలేదు. దీంతో సమన్వయ లోపం కనిపిస్తుంది.

• అధికారులను కలవాలంటే కష్టమే..

జిల్లాలో అధికారులను కలవడం కష్టంగా మారింది. జిల్లాకు సంబంధించిన కార్యాలయాలన్నీ కలెక్టరేట్‌లోనే ఉన్నాయి. జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు కలెక్టరేట్‌కు వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలంటే అధికారులు సమయానికి ఉండడంలేదు. కలెక్టరేట్‌లో ఆయా శాఖలలో అధిపతులు ఎప్పుడు ఏ అధికారి ఉంటారో ఉండరో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారి ఉన్న ఆయనను కలవాలంటే (తరువాయి 8వ పేజీలో..)

మా భూమిని కబ్జాచేసి అమ్మేస్తున్నారు..

- గంగాణి చిన్ననర్సింలు, భవానిపేట, పాల్వంచ



పాల్వంచ మండలం లోని భవానిపేటలో మా తల్లి గంగాణి లస్మవ్వ పేరుపై ఉన్న 2.37 గుంటల భూమి ఉంది. ఆ భూమిని తాము ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుం టూ వస్తున్నాం. స్థానికంగా ఉండే మాజీసర్పంచ్‌తోపాటు మరో నలుగురు తప్పుడు పత్రాలు సృష్టించి మమ్మల్ని నానా అవస్థలకు గురిచేస్తున్నారు. న్యాయం కోసం ప్రజావాణిలో మూడుసార్లు వచ్చాం. అయినా ఎలాంటి పరిష్కారం కాలేదు.

ప్రజావాణికి 145 ఫిర్యాదులు

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 145 ఫిర్యాదు వచ్చినట్లు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. భూముల సమస్యలు, రెండుపడకగదుల ఇళ్ల మంజూరు, రైతుభరోసా, సదరం సర్టిఫికెట్లు, పింఛన్ మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదు అందాయి. మొత్తం 145 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తులను పరిశీలించి సాధ్యాసాధ్యాలపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఫిర్యాదు చేసినా పరిష్కారం చూపడం లేదు..

- నిట్టుశంకర్‌రావు, అవదూత నరేందర్, 10వవార్డు, కామారెడ్డి



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 10 వార్డులో మంచినీటి ట్యాంకు శిథి లావస్థకు చేరి కూలేలా ఉంది. దీనిపై గతంలో మున్సిపల్ కార్యాలయం లో వినతులు అందించి నా ఫలితం లేదని ప్రజా వాణిలో సైతం ఫిర్యాదు చేశాం. ఇక్కడ కూడా స్పందన అంతంత మాత్రంగానే ఉంది. ఇప్ప టికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని అ నుకొని సంఘటన జరిగి ప్రాణనష్టం జరగకు ండా చూడాలి.



17 మండలాలు ఆరెంజ్ జోన్‌లోకి

- జిల్లాలో నిప్పులు కురిపిస్తున్న సూరీడు
- 40 డిగ్రీల సెల్సియస్ పైనే ఉష్ణోగ్రతల నమోదు

కామారెడ్డి టౌన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాపై సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దాదాపు అన్ని మండలాల్లో 37 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నుంచి 41.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతల వరకు నమోదయ్యాయి. 17 మండలాలు ఆరెంజ్ జోన్‌లోకి వెళ్లినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నిజాంసాగర్ మండలం హసన్‌పల్లిలో 41.8 డిగ్రీలు, పాల్వంచ మండలం ఎల్పుగొండ 41.8, డొంగ్లి 41.4 డిగ్రీలు, జుక్కల్ 41.4 డిగ్రీలు, మద్నూర్ మండలం మేనూరు 41.2 డిగ్రీలు, పిట్లం 41.1 డిగ్రీలు, మద్నూర్ మండలం సోమూర్, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలం మాచాపూర్‌లలో 40.9, బిచ్కుంద, దోమకొండ 40.7 డిగ్రీలు, కామారెడ్డి, గాంధారి మండలం సర్వాపూర్ 40.5, బిక్కనూరు 40.4, తాడ్వాయి 40.2, నసురుల్లాబాద్ 40.1, మాచారెడ్డి మండలం లచ్చాపేట 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రైతులు సొంతంగా విద్యుత్ మరమ్మతులు చేయొద్దు

- ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్



విద్యుత్ మరమ్మతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

లింగంపేట,మార్చి17 (ఆంధ్రజ్యోతి): రైతులు సొంతగా విద్యుత్ మరమ్మతులు చేయకూడదని ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం లింగంపేట మండలంలోని నల్లమడుగు గ్రామంలో పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ లైన్లపైన అవగాహన కల్పించారు. బోరుమోటార్లకు కేపాసిటర్లు బిగించుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ లైన్లలోను, ట్రాన్స్‌ఫార్మర్‌ల లోనూ ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు రైతులు వాటి రిపేరు కోసం ప్రయత్నించవద్దని ఆయన హెచ్చరించారు. లైన్‌మెన్‌కు సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు. విద్యుత్ సిబ్బంది సైతం సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకొని పనులు నిర్వహించాలని ఆయన తెలిపారు. అజాగ్రత్తగా విద్యుత్ రిపేర్లు చేపట్టి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో డీఈ విజయసారథి, ఏడీ మల్లేష్, ఏఈ హరీష్‌రావులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.



పోచారం రిజర్వాయర్, నాగన్న మెట్ల బావిని
అభివృద్ధి చేస్తాం

- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం రిజర్వాయర్‌ను ఎకో టూరిజం, వాటర్‌బేస్ట్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధిచేసి ప్రోత్సహించడానికి, లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడుమెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఎలాంటి ప్రతిపాదనలు ఉన్నాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్‌ను ఎకో టూరిజం, వాటర్‌బేస్ట్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ప్రాచీన దిగుడుమెట్ల నాగన్నబావి అభివృద్ధి ప్రతిపాదన పై ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. పోచారం రిజర్వాయ ర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామన్నారు. పోచారం ప్రాజెక్ట్‌లో రవాణా, బోటింగ్, పార్కింగ్, ట్రెకింగ్, చిన్నపిల్లల కోసం ఆటలు, నాగన్నబావి వద్ద ఫుడ్‌కోర్టు లైటింగ్, సిలింగ్ ఏర్పాటు తదితర అంశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని మంత్రి తెలిపారు.

జిల్లాలో ఇన్‌చార్జ్ మంత్రి ఆధిపత్యం ఎంతవరకో చెప్పాలి


- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



జిల్లాలో ఇన్‌చార్జ్ మంత్రి ఆధిపత్యం ఎంతవరకు ఉంటుంది.. ఆ జిల్లాలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్‌చార్జి మంత్రి నియంత్రణ ఎంతవరకు కొనసాగుతుందో ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఇన్‌చార్జ్ మంత్రి జీవో ప్రకారంగా శాసనం ద్వారా నిర్మితమైన వ్యక్తులా.. పార్టీ పరంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను నియంత్రించడం కోసం ఏర్పాటుచేశారా అనేది తెలపాలని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వారిని వదిలేసి ఓడినవారు.. పారిపోయిన వారి ద్వారా నియోజకవర్గంలో జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి శాంక్షన్‌లు ఇవ్వడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని బీఆర్ఎస్ విస్మరించింది

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు విమర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పోచారం ప్రాజెక్ట్ పర్యటికంగా అభివృద్ధిచేసేందుకు అను కూలంగా ఉందని ప్రభుత్వం చొరవచూపి పర్యటక ప్రాంతంగా మార్చాలని స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై, సమస్యలపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. మాజీ ఎమ్మెల్యేలు సైతం ప్రజాసమస్య లను పరిష్కరించలేదన్నారు. వందేళ్ల చరిత్ర గల పోచారం ప్రాజెక్ట్‌తోపాటు అభయారణ్యం, గెస్ట్ హౌస్‌లాంటి సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ పర్యాటక ప్రాం తంగా అభివృద్ధిచేస్తే ఇక్కడి ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాజెక్ట్ వద్ద బోటుసౌకర్యం కల్పించాలని కాటేజీలు నిర్మించాలని పర్యటక అభివృద్ధి చేసేందుకు ఇకో టూరిజం కింద నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా లింగంపేటలోని నాగన్న మెట్లబావిని, వీరన్నగుట్టను, కాలభైరవస్వామి, భీమేశ్వరాలయాలను ఆధ్యాత్మిక ఆలయాలుగా మార్చి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు.



కమనీయం.. పార్వతీ సిద్ధరామేశ్వర స్వామి కల్యాణం

- కల్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

7లో

ఇందిరమ్మ లబ్ధిదారులకు
మార్క్ అవుట్ ఇవ్వాలి: కలెక్టర్

కామారెడ్డి టౌన్, మార్చి17 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లకు అర్హత కలిగిన నిరుపేద లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో కలిసి ఆర్డీఓలు, సబ్‌కలెక్టర్, ఎంపీడీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. వాటి నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. లేఅవుట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31 నాటికి 25శాతం రిబేట్ ఉందని, దరఖాస్తుదారులు నెలాఖరులోగా చెల్లించుటకు దరఖాస్తుదారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓలు, సబ్‌కలెక్టర్లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరం ముగిసిపోతున్నందున ప్రాపర్టీ ట్యాక్స్ వందశాతం వసూలు చేయాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు అద్దెబోర్ల నుంచి ట్యాంకర్ల ద్వారా సరాఫరా చేయాలని తెలిపారు. ఉపాధిహామీ కింద మంజూరు అయి ప్రారంభించని పనులు రద్దు చేసి వాటి స్థానంలో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని చేపట్టాలని ఆదేశించారు. సీసీ రోడ్డు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు జరిగే ప్రాంతంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జడ్పీ సీఈవో చందర్, డీఆర్డీవో పీడీ సురేందర్, హౌసింగ్ పీడీ విజయాపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

ఉపాధి హామీ పనుల ఇష్టారాజ్యంపై లీగల్ నోటీసులు



కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో లీగల్ నోటీసు అందిస్తున్న దృశ్యం

కోటగిరి,మార్చి17(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనులు చేపట్టడంలో అధికారులు ఇష్టరాజ్యంగా వ్యవహరించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులకు లీగల్ నోటీసులు అందించారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం లీగల్ నోటీసులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి, పొతంగల్, వర్ని, చందూర్, మోస్రా మండలాల పంచాయతీ ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులకు, పంచాయతీ రాజ్ ఏఈలకు హైకోర్టు న్యాయవాది ద్వారా నోటీసులు పంపించారు. ఉపాధి హామీ పథకంలో నిబంధనలు పాటించకుండా పనులను ఎలా కేటాయించారని నోటీసులో ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తెలిపి తీర్మానాలు అందించిన తర్వాత పనులను ప్రారంభించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా పనులను చేపట్టడంపై సమాధానం ఇవ్వాలని లీగల్ నోటీసులో ప్రశ్నించారు.కోటగిరిలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మిర్జా ముజాఫర్ బేగ్, పొతంగల్ పంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దార్ గంగాధర్‌తో పాటు వర్ని, చందూర్ ఎంపీడీవోలు,పంచాయతీ రాజ్ ఏఈలతో సహ13మందికి నోటీసులు అందించారు.తహసీల్దార్‌కు నోటీసులు అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులుఆనంద్,వహీద్, సోహెల్,సలీం, నసీర్ తదితరులున్నారు.

జాతీయ విద్యావిధానం అమలు చేయొద్దు



సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్‌లు

ముప్కాల్, మార్చి17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జాతీయ విద్యవిధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవద్దంటు అంగన్‌వాడి టీచర్‌లు ధర్నాకు దిగారు. సోమవారం ముప్కాల్ మండలంలో అంగన్‌వాడి కేంద్రంలో జిల్లా కేంద్రంలో సమ్మెకు దిగివెళ్లారు. ఐసీడీఎస్ ఏర్పడి 50ఏళ్లు అవుతుందని, నూతన విధానాలతో రాష్ట్రంలో 56కేంద్రాలలో 3నుంచి 6ఏళ్ళ పిల్లలతో ప్రీప్రైమరీ, ఎలిమెంటరీ కేంద్రాల ఏర్పాటును పలు జిల్లాలో ప్రారంభించారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఐసీడీఎస్ ప్రైవేటీకరణ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల అంగన్‌వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. మాదిగల వ్యతిరేక పాలన

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్



సంఘీభావం తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు



రిలే దీక్షలో మాట్లాడుతున్న ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజామ్ వెంకటస్వామి



బోధన్‌లో కొనసాగుతున్న దీక్షలు

కోటగిరి,మార్చి17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదని మాదిగల వ్యతిరేక పాలన అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ విమర్శించారు. పొతంగల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష సోమవారంతో 9వ రోజుకు చేరుకుంది. దీక్ష శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ఏడాది ఆగస్టు 1వ తేదిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూనే డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం జరిగిందన్నారు. డాక్టర్ షమీమ్ అక్తర్‌ను ఏకసభ్య కమీషన్ ఛైర్మన్‌గా నియమించి నివేదిక తీసుకుని అది శాస్త్రీయంగా లేదని మళ్లీ గడువు పెంచి అదే రిపోర్టును యదాతథంగా పెట్టడం మాదిగలను మోసం చేయడమే అయిందని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో మార్చి 12వ తేదిన వర్గీకరణ చట్టం తీసుకువస్తామని చెప్పి మాట తప్పిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పోచీరాం, యాదవరావు, సాయిలు, అబ్బయ్య, సంగయ్య, లాలయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: వర్గీకరణ జాప్యం చేయకుండా తక్షణమే చట్టబద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జి గందమాల నాగభూషణం డిమాండ్ చేశారు. మోపాల్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 75సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల ఉమ్మడి విధానం వల్ల మాదిగలకు నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇప్పటికే విడుదలైన గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో రిజర్వేషన్లను అమలుచేస్తామని హామీఇచ్చారని కానీఫలితాలను వర్గీకరణ అమలు చేయకుండానే విడుదల చేయడం వల్ల మాదిగలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం కిష్టయ్య, ఎర్రోల్ల సుధాకర్, గంగాధర్, నడ్పి గంగారాం, లక్ష్మి, సావిత్రి, సమిత, గంగారాం, సుధాకర్, పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌కు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బోధన్‌లో చేపట్టిన రిలే నిరవధిక నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం దీక్షల్లో మావందిఖుర్దు గ్రామానికి చెందిన రవి కిరణ్, పీరయ్య, గంగాధర్, సుధాకర్, రవి, శ్రీకాంత్, ప్రవీణ్, అశోక్‌లు దీక్షలో కూర్చున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గంధమాల చంద్రయ్య, తాడెం అబ్బయ్య, జాదు, ఫకీరా నాయక్‌లు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంత వరకు అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్నారు.

ఆర్మూర్‌టౌన్: మాదగల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్‌లు కల్పించాలని ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజామ్ వెంకటస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన 8వ రోజు రిలే నిరహర దీక్షలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ బిల్లులో లోపాలు లేకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించాలని జనాభాకు అనుగుణంగా 11శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. వర్గీకరణ చట్టబద్దత చేయకుండా ఉద్యోగ నియమకాలు చేపట్టవద్దని, ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి అమలు చేయాలని అన్నారు. 75ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉపకులాలు ఉమ్మడి రిజర్వేషన్ వల్ల తీవ్ర అన్యాయానికి గురయ్యామని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగలకు రెండు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మైలారం బాలు, రింగుల భూషణ్, గందమల్ల నాగభూషణం, చేపూరి శ్యామ్, మైలారం రాము, నూత్‌పల్లి సంతోష్, సిద్దపల్లి మారుతి, మంద సంజీవ్, మంగ్లారం రవి, రాజేశ్వర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన

● పోలీసు బందోబస్తు మధ్య రాజీ కోసం అధికారుల సమావేశం



మాట్లాడుతున్న తహసీల్దార్ సాయిలు



హాజరైన వివిధ సంఘాల సభ్యులు

వర్ని,మార్చి17(ఆంధ్రజ్యోతి):మండలం తగిలేపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన విభేదాలకు దారి తీసింది. గ్రామానికి చెందిన బక్క రాములు అనే వ్యక్తి తన స్వంత ఖర్చుతో శివాజీ విగ్రహాన్ని కొనుగోలు చేసి గ్రామానికి అప్పజెప్పారు. అయితే విగ్రహ ఏర్పాటు కోసం అనుకూలమైన స్థలం లేకపోవడంతో గ్రామ ప్రజలు పెరిక సంఘం భవనం ముందు ఏర్పాటు కోసం సిద్ధమయ్యారు. దీంతో పెరిక కులస్థులు తమ సంఘం ఎదుట విగ్రహం ఈశాన్య మూలంలో ఏర్పాటు చేస్తే తమకు అనుకూలం కాదని అభ్యంతరం తెలిపారు.ఈ సంఘటనపై పెరిక సంఘం వారు పోలీసులు, రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా మిగతా 20కుల సంఘాలు కూడా ఆయా అధికారులను సంప్రదించారు. దీంతో సోమవారం తహసీల్దార్ సాయిలు, సీఐ కృష్ణ ఎస్ఐ రమేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని కులాల వారితో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఛత్రపతి శివాజీ అన్ని మతాల వారికి ఆరాధ్య దైవమని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ భవిష్యత్తులో కక్ష్యలకు తావులేకుండా శాంతియుతంగా పరిష్కారం చూపాలని తహసీల్దార్ కోరారు. దీంతో అన్ని కులాల వారి అభిప్రాయాలను రికార్డు చేశారు. విగ్రహ ఏర్పాటు కోసం రెండు రోజుల సమయం ఇస్తామని అప్పటి లోగా విభేదాలకు తావులేకుండా సమస్యను పరిష్కరించుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. అధికారుల సూచన మేరకు అన్ని వర్గాల వారు అంగీకరించారు. రెండు రోజుల్లో తమ అభిప్రాయం చెబుతామని చెప్పగా ఆ తర్వాత రాత పూర్వకంగా లేఖను అందిస్తామని అధికారులు పేర్కొన్నారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ సతీమణికి నివాళి అర్పించిన మంత్రి



పార్థివ దేహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి సీతక్క

ఏర్గట్ల, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన నిజాం కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపల్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ నాయుడు అశోక్ సతీమణి నాయుడు సువర్ణ సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో మంత్రి సీతక్క హైదరాబాద్‌లోని డాక్టర్ నాయుడు అశోక్ స్వగృహంలో ఆయన సతీమణి సువర్ణ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాగా ఆమె అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కోటగిరి,మార్చి17(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీవో చందర్ సోమవారం తనిఖీ చేశారు. జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో శంకర్, ఉపాధ్యాయులున్నారు.

బాల్కొండలో వారసంత వేలం

ముప్కాల్, మార్చి17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10.30గంటలకు 2025-26సంవత్సరానికి వారసంత వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు వార సంత కోసం రూ.25వేలు, రోజువారి సంతకు రూ.35వేలు పాల్గొనే వారు డిపాజిట్ రూ.20వేలు చేయాలని సూచించారు.

కొత్తపల్లిలో బాధితుల పరామర్శ

ముప్కాల్, మార్చి17(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణానికి భూమిపూజ

జక్రాన్‌పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో త్రీశక్తి పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. పిరమిడ్ ధ్యాన దంపతులు బూస లావణ్య శ్రీధర్‌లు కలిసి వారి ఇంటి వద్ద ధ్యాన కృషి సీని యర్ మాస్టర్ మిట్ట మనోహర్ మందిరం నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. ముఖ్యఅతిథిగా పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు, అడ్వకేట్ సాయికృష్ణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మిట్ట మనోహర్ మాట్లాడుతూ పిరమిడ్‌లు గొప్పశక్తి క్షేత్రాలు అని, ప్రతీఒక్క పిరమిడ్ మాస్టర్ ప్రతీ గ్రామంలో పిరమిడ్‌లు నిర్మించాలని, శక్తిని ఉపయోగించుకొని ప్రతీరోజు ధ్యాన సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో నవనాథపురం కమిటీ సభ్యులు లక్ష్మణ్, శ్రీనివాస్, సాయినాథ్, నిశాంత్, గంగారెడ్డి, సుదర్శన్, మల్లయ్య, సతీష్‌గౌడ్, దేవరాజ్, సతీష్‌లు పాల్గొన్నారు.

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

ముప్కాల్, మార్చి17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలసీ ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను సోమవారం ముప్కాల్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన తోట భూమేశ్వర్ గత సంవత్సరం జూన్‌లో గుండెపోటుతో మృతిచెందగా మాజీ ప్రభుత్వ విప్ టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ చొరవ తీసుకొని ఎన్ఆర్ఐ పాలసీ కింద బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందే విధంగా కృషి చేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి17(ఆంధ్రజ్యోతి): ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ఓడి రమేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిచౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనదారుడు వాహనానికి సంబంధించిన పేపర్‌లు దగ్గర ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్సై రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

వైభవంగా శివలింగ నందీశ్వర విగ్రహాల ప్రతిష్ఠాపన

రామారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో శివలింగ నందీశ్వర విగ్రహాల ప్రతిష్ఠాపన సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పురోహితులు శ్రీ హనుమాన్ ఆలయానికి చేరుకొని ప్రత్యేక హోమాలను, పాటలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయంలో పెద్దఎత్తున భక్తులు రావడంతో తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు భరత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అంజల్ రెడ్డి, నాయకులు బాపురెడ్డి, యాదరావు, అంజయ్య , శ్రీనివాస్, రాజు, శంకర్, రాజకీయ నాయకులు, వ్యాపారులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పరీక్ష నిర్వహణ తీరుపై ఎమ్మెల్యే ఆరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజామాబాద్ అర్బన్, మార్చి17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్ష ల్లో జోరుగా మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో జిల్లా ఎడిషన్‌లో వచ్చిన కథనానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆరా తీశారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు తాను మంత్రిగా పనిచేసిన సమయంలో సిట్టింగ్ స్క్వాడ్‌లుగా రెవెన్యూ అధికారులను నియమించిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆయన జిల్లా అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ విషయమై జిల్లా ఇంటర్మీడియేట్ రవికుమార్ సైతం స్పందించారు. జిల్లాలో ఎక్కడ కూడా మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

యూనివర్సిటీకి గుర్తింపు తీసుకురావాలి

● వీసీ యాదగిరిరావు



తెయూలో డాక్టరేట్ పట్టాను అందజేస్తున్న వీసీ యాదగిరిరావు

డిచ్‌పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ పరిశోధనలతో తెలంగాణ విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరిలు అన్నారు. తెయూలో డాక్టరేట్ సాధించిన కృష్ణప్రసాద్ తైవాన్‌లోని నేషనల్ డాంగ్వా యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా వర్సిటీకి వచ్చిన ఆయనను వీసీ, రిజిస్ట్రార్‌లు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ అడ్మిషన్ సాధించడం తెలంగాణ విశ్వవిద్యాలయానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి తెయూకు మరింత గుర్తింపు తేవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ శిరీష, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రథమస్థానంలో ఫుట్‌బాల్ బాలికల జట్టు



వనపర్తి జిల్లా కేంద్రంలో గెలిచిన ఫుట్‌బాల్ బాలికల క్రీడాకారులు

రామారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన 68వ అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చూపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ప్రతిభచూపడంపై పాఠశాల వ్యాయామం ఉపాధ్యాయులు చంద్రయ్య సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఎంపికైన అక్షరకు సన్మానం

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.అక్షర ఎంపికైనందున సోమవారం క్రీడాకారిణికి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈనెల 14, 15, 16వ తేదిల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రథమ స్థానంలో గెలుపొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రయ్యలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి డీఎస్పీగా సుంకరి శ్రీనివాస్



ఎల్లారెడ్డి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న సుంకరి శ్రీనివాస్

ఎల్లారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి డీఎస్పీగా సుంకరి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి డీఎస్పీగా పనిచేసిన శ్రీనివాసులు డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేట సైబర్ క్రైమ్ డీఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఎల్లారెడ్డికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

సొసైటీ పాలకవర్గ పదవీకాలం పెంచడంపై హర్షం

ఎల్లారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సొసైటీల పదవీకాలం మరో ఆరునెలలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎల్లారెడ్డి పాలకవర్గం చైర్మన్ నర్సింలు, వైస్ చైర్మెన్ ప్రశాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కార్యాలయంలో జీవో కాపీలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గ పదవీకాలం పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని, అదే విధంగా రైతుల కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గోపికృష్ణ, సీఈఓ విశ్వనాథం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో సెమినార్

కామారెడ్డిటౌన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో సోమవారం విద్యార్థిసేన ఆధ్వర్యంలో ఫ్రమ్ క్యాంపస్ టూ కేరియర్ సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ విస్పోర్ట్ అండ్ ఏబీసీఎడ్ టెక్ సీఈవో దిల్మిత్ చాదా మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ముందు కెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిసేన జిల్లా అధ్యక్షుడు కోత్మీరేకర్ వినయ్, ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

కామారెడ్డిటౌన్,మార్చి 17(ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికారసంస్థ అనుబంధ కార్యాలయమైన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఆఫీస్‌లో ఆఫీస్‌ప్యూన్ కాంట్రాక్ట్ పోస్టుభర్తీకి దరఖాస్తు చేసుకోవాలని న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి నాగరాణి తెలిపారు. కనీస విద్యార్హత పదోతరగతి, వయస్సు 34 సంవత్సరాలు మించి ఉండకూడదని, జీతం రూ.14 వేలు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విధానం, మరిన్ని వివరాలకు కామారెడ్డి డిస్ట్రిక్ కోర్టు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

కరాటే పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

పెద్దకొడప్‌గల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మేడ్చల్‌లో ఆదివారం నిర్వహించిన 3వ జాతీయ కరాటే పోటీలలో పెద్ద కొడప్‌గల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పథకాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కరాటే శిక్షకులు శివకుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు 3వ జాతీయ కరాటే పోటీలలో ప్రతిభచాటి బంగారు పతకాలు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

పాఠశాల విద్యార్థుల సందర్శన

గాంధారి,మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గాంధారి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పలు ప్రదేశాలను సందర్శించారని ప్రధానోపాధ్యాయుడు వెంక టేశ్వర్‌గౌడ్ తెలిపారు. బీర్కూర్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం ,రుద్రూర్ ఆహారసాంకేతిక, వ్యవసాయ కళాశాల, బాసర సరస్వతి ఆలయాలు, అలీసాగర్, సారంగాపూర్ పాలశీతలికరణ కేంద్రం, ఆహార ఉత్ప త్తులు, పాలనాణ్యత, ప్రాసెసింగ్, ప్యాకింగ్ గురించి తెలుసుకున్నారు. చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణశైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలు సుకొవచ్చని తెలిపారు. విజ్ఞానాన్ని పెంపొందించే ఈ సందర్శనలో ఉపాధ్యాయబృందం మల్లేష్, చిరంజీవి, వనజ,రాధాదేవి, చక్రధర్,శంకర్‌గౌడ్, జ్ఞానేశ్వర్, బాలిరెడ్డి పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

జక్రాన్‌పల్లి,, మార్చి17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస్ పథకం కోసం నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సతీష్‌కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నిరుద్యోగులైన అర్హత గల వారు సోమవారం నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సిద్దులగుట్టపై ప్రత్యేక పూజలు

పెర్కిట్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు కుమార్ శర్మ ఆధ్వర్యంలో సిద్దుల గుట్టపై గల శివాలయంలో భక్తులు పంచామృతాలతో సిద్దేశ్వరునికి అభిషే కాలు చేశారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలకీ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు చేస్తూ అలరించారు. ఆలయ కమి టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, కోడిగల మల్లయ్య, ప్రశాంత్‌గౌడ్, చరణ్‌రెడ్డి, బోండ్ల ఆనంద్, హాజరి సతీష్, అలిశెట్టి నరేష్, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

భీమ్‌గల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుమం గళి చౌరస్తా వద్ద దహనం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షుడు స్వామి, జెజె.నర్సయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీసీసెల్ మండల అధ్యక్షుడు కోరాడి రాజు, యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, శేఖర్, కౌన్సిలర్ సీఎస్.గంగాధర్ పాల్గొన్నారు.

'ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి'

భీమ్‌గల్, మార్చి17(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఆసుపత్రుల వారు నిబంధనలు పాటించాలని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి రమ్య సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసి ల్యాబ్ వార్డు, ఐసీయూలను పరిశీలించి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సబ్‌యూనిట్ అధికారి సాయి, ప్రభుత్వ వైద్యులు, ప్రైవేటు వైద్యులు, తదితరులు ఉన్నారు.

అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి

రామారెడ్డి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో ఆయన అందరికీ విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి, ఈజీఎస్ ఏపీవో ధర్మారెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి లాగొద్దని ఇటుకబట్టీల యజమానుల వినతి



మాట్లాడుతున్న ఇటుకబట్టీల యజమానులు

డిచ్‌పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అధికార ప్రతిపక్ష రాజకీయ నాయకుల మధ్య ఎన్నో విమర్శలు, ప్రతివిమర్శలు ఉంటాయని, అయితే రాజకీయాల్లోకి తమను లాగవద్దని ఇటుక బట్టీల యజమానులు పేర్కొన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి శివారులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటుకబట్టీల యజమానులు మాట్లాడుతూ తామంతా పొట్టకూటి కోసం ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకుని నిబంధనల మేరకు ఇటుకబట్టీలను నడుపుతున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా బతుకుతున్న తమకు అనవసరంగా రాజకీయాల్లో లాగొద్దన్నారు. సమావేశంలో మురళీ, నారాయణ, అంజిబాబు, శ్రీనివాస్‌రావు, మహేష్ పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగు.. భలే బాగు!

● పెట్టుబడి, కూలీల ఖర్చు తక్కువ
● ఆసక్తి చూపిస్తున్న రైతులు
● బోధన్ డివిజన్‌లో 5వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు


ఎత్తొండ శివారులో సాగవుతున్న మొక్కజొన్న


అడవి పందుల బారి నుంచి రక్షించుకునేందుకు పాత చీరలు కట్టిన దృశ్యం

కోటగిరి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రబీలో మొక్కజొన్న సాగు భలే బాగు అని రైతులు పేర్కొంటున్నారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు మొక్కజొన్నపైనే మక్కువ చూపుతున్నారు. అడవి పందుల బెడద ఉన్నప్పటికీ వాటి నుంచి రక్షించుకునేందుకు సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకొని మరీ సాగు చేస్తున్నారు. ముఖ్యంగా పెట్టుబడులు, కూలీల ఖర్చు తక్కువ. స్థిరమైన ఆదాయం రావడంతో రైతులు ఈ పంటలను ఎంచుకుంటున్నారు. కూరగాయల సాగుకు పెట్టుబడి, కూలీ ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. దీంతో పాటు స్థిరమైన ఆదాయం రాకపోవడంతోనే రైతుల చూపు ఆదాయం ఇచ్చే పంటలపై దృష్టి సారిస్తున్నారు.

● ఖరీఫ్ నుంచి రబీలోకి

ఒకప్పుడు ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు చేసే వారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు ఇబ్బందిగా మారుతుండడంతో రబీలో సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో క్వింటాలుకు 2,250రూపాయలకు పైగా ధర పలుకుతుంది. రబీలో దిగుబడులు ఆశించిన స్థాయిలో వస్తుండడంతోనే దీనిపై మక్కువ చూపుతున్నారు.

● యాసంగిలో పెరిగిన సాగు విస్తీర్ణం

యాసంగి సీజన్‌లో రైతులు మొక్కజొన్న పంట సాగుపై మొగ్గు చూపడంతో గతంలో ఎన్నాడు లేని విధంగా సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి, ఇతర పంటలను సాగు చేసిన ఆశించిన దిగుబడి రాలేదు. దీంతో కొంతమంది రైతులు వరి స్థానంలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. పంట సాగుకు నీరు తక్కువ మోతాదులో అవసరం ఉండడంతో రైతులు మొక్కజొన్న సాగుకు ముందుకు వచ్చారు.

● బోధన్ డివిజన్‌లో పెరిగిన సాగు విస్తీర్ణం

బోధన్ డివిజన్ పరిధిలో వరి స్థానంలో మొక్కజొన్న సాగు పెరిగింది. నిజాంసాగర్ నీటి సరఫరా ఉన్న ప్రాంతంలోని రైతులు మొక్కజొన్న పంటకు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్‌లోని కోటగిరి, వర్ని, మోస్రా, చందూర్, రుద్రూరు, బోధన్, ఎడపల్లి తదితర మండలాల్లో విరివిరిగా పంటను సాగు చేస్తున్నారు. యాసంగిలో వరిపంటకు సాగు పెట్టుబడులు, కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో ఆరుతడి పంటల సాగు ప్రయోజనకరంగా ఉందని రైతులు తెలిపారు. తక్కువ కాలం తక్కువ పెట్టుబడితో ఎకరానికి సుమారు 25నుంచి 30క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ

● తాతారావు, రైతు, ఎత్తొండ క్యాంప్



వరి పంటలో ఆశించిన దిగుబడులు రాకపోవడంతో యాసంగిలో 10ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నాను. ఇతర పంటల సాగుకు పెట్టుబడులు ఎక్కువ అవుతున్నాయి. తక్కువ పెట్టుబడితో మొక్కజొన్న సాగుతో మంచి లాభాలు వస్తాయని ఆశిస్తున్నాం. అధికారులు ప్రత్యామ్నాయ పంటలపైన రైతులకు అవగాహన కల్పించాలి.

ఫేటా..ఫేట్...

బాలికలకు విద్యాభ్యాసం పట్ల ప్రత్యేక శ్రద్ధ

● సీహెచ్ సరోజన, కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారి, నిజాంసాగర్



కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం చేసే బాలికలకు విద్యాభ్యాసం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. విద్యాలయంలో 343 మంది విద్యార్థినీలు ఉన్నారు. హాస్టల్ వసతితో పాటు విద్యాలయం కూడా ఈ విద్యాలయంలో కొనసాగుతుంది. మెనూ ప్రకారంగా భోజనాన్ని, అల్పాహారాన్ని అందిస్తున్నాం. బాలికలకు నెలకు ఒకసారి వైద్య పరీక్షలు చేస్తున్నామని నిజాంసాగర్ కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారి సీహెచ్ సరోజన ఆంధ్రజ్యోతికి వివరించారు.

ఆంధ్రజ్యోతి: పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి. పదవ తరగతిలో విద్యాభ్యాసం చేసే బాలికలు ఎంత మంది ఉన్నారు?

ప్రత్యేక అధికారి: పదో తరగతి పరీక్షలు మరో నాలుగు రోజుల తరువాత ఈనెల 21 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మా విద్యాలయంలో పదో తరగతిలో 42 మంది బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా విద్యాలయంలో ఎంత మంది బాలికలు ఉన్నారు? ఎన్ని తరగతులు నిర్వహిస్తున్నారు?

ప్రత్యేక అధికారి: కస్తూర్బా విద్యాలయంలో 343 నుంచి బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆరో తరగతి నుంచి మొదలుకుని ఇంటర్మీడియట్, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోర్సుల్లో కూడా విద్యాభ్యాసం కొనసాగుతుంది.

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం చేసే బాలికలకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నారా? నెల ఒక్కంటికి ఎన్ని రూపాయలు చెల్లించనున్నారు.

ప్రత్యేక అధికారి: కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం చేసి 343 మందికి 75 శాతం హాజరు శాతం ఉంటేనే బాలికలకు కాస్మోటిక్ ఛార్జీలు అందిస్తాం. నేరుగా బాలికల తల్లిదండ్రుల జాయింట్ అకౌంట్‌లో వంద రూపాయలను నెలకు జమ చేస్తారు.

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం చేసి బాలికలకు కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నారు? విద్యార్థుల పరిజ్ఞానం కోసం కంప్యూటర్లు విద్యాలయంలో అందుబాటులో ఉన్నాయా?

ప్రత్యేక అధికారి: విద్యాలయంలో విద్యాభ్యాసం చేసి 363 మందికి ప్రత్యేకమైన కంప్యూటర్ క్లాసులు లేవు. విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ లేదు. కంప్యూటర్ ఆసక్తి ఉన్న బాలికలు సెలవు రోజుల్లో పేరెంట్స్ సంరక్షణలోనే నేర్చుకోవాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా విద్యాలయంలో బాలికలకు భోజనం అల్పాహారంతో పాటు చికెన్, మటన్ ఎప్పుడెప్పుడు అందిస్తారు?

ప్రత్యేక అధికారి: విద్యాలయంలో విద్యాభ్యాసం చేసే బాలికలకు ఉదయం రాగి జావతో పాటు రోజుకో రకం టిఫిన్లు అందిస్తాం. ప్రతినెల 1, 3, 5 ఆదివారాలలో చికెన్, 2, 4 ఆదివారాలలో మటన్ 2, 4 బుధవారాల్లో రాత్రి చికెన్ అందిస్తాం. ఒక్కొక్క బాలికకు నెలకు ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తుంది.

ఆంధ్రజ్యోతి: విద్యాలయంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోర్సుల్లో ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో ఎంత మంది బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు?

ప్రత్యేక అధికారి: కస్తూర్బా విద్యాలయంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 72 మంది బాలికలు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ట్రైనింగ్‌లో ఉన్నారు. ఇప్పటికే మోస్ట్లీ ప్రాక్టికల్స్ పరీక్షలు జరిగాయి.

● (నిజాంసాగర్, ఆంధ్రజ్యోతి)

కమనీయం.. సిద్ధరామేశ్వర స్వామి కల్యాణం

● స్వామివారికి ఓడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు ● ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండాలు


స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

భిక్కనూరు, మార్చి 17(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అగ్నిగుండాలు, సిద్ధగిరి సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హిం చా రు. అనంతరం ఉత్సవ విగ్రహాలను డోలుసోన్నాయిల మధ్య ఉత్స వ విగ్రహాలను ఊరేగించి ఆలయ ప్రాంగణంలో తీరొక్క పూలతో ఏర్పాటు చేసిన ముత్యాల పందిరిలో వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ పార్వతి సిద్ధరామేశ్వర స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా మెదక్, సిద్దిపేట, నిజామా బాద్ జిల్లాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులు స్వామివారికి ఓడిబియ్యం పోసి, కట్న కానుకలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా ఆలయ నలుమూలలు శివనామస్మరణతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా భిక్కనూరు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు చల్లటి నీరు అందజేయ్యగా, భిక్కనూరు చైతన్య పాఠశాల విద్యార్థులు వాలంటీర్లుగా విధులు నిర్వహించారు.

ముగిసిన హరినామ సప్తాహ

మద్నూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దతడగూర్ గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న హరినామ సప్తాహ సోమవారం ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు హరినామ సప్తాహ, శివనామ సప్తాహ పేరుతో వారం వారం ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్రలో ప్రసిద్ధి గాంచిన చంద్రశేఖర్ మహారాజ్ హాజరై భక్తులకు ఉపదేశం ఇచ్చారు. ప్రతీ వ్యక్తి దైవాన్ని కొలవాలని భక్తి మార్గమే ధర్మం అని గుర్తు చేశారు. వేలాది మంది సాధు సంతులు హోమాలు, భజన కార్యక్రమాలు చేపట్టడం వల్లనే నిర్వహించడం వల్లనే ప్రకృతి పులకరించి వర్షాలు కురుస్తున్నాయని సూచించారు. ప్రతిఒక్కరూ తమ కుటుంబంతో సప్తాహలలో పాల్గొనాలని సూచించారు. జ్ఞానేశ్వర్ మహారాజ్ తుకారాం మహారాజ్ లాంటి గొప్ప వ్యక్తులు దైవాన్ని కొలవడం వల్లనే గొప్పవారయ్యారని గుర్తు చేశారు. ప్రతీ మనిషికి తల్లి తండ్రితో పాటు గురువును ఎంపిక చేసుకోవాలని గురువు చెప్పిన బాటలో నడవాలని కోరారు. భజన బృందాన్ని గ్రామస్థులు సన్మానించారు.

జోరందుకున్న ఇఫ్తార్ విందులు.. పెరిగిన పండ్ల ధరలు

● నియమ నిష్ఠలు, దైవారాధనల మధ్య కొనసాగుతున్న రంజాన్ ఉపవాస దీక్షలు


రంజాన్ ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్న కోనాసముందర్ ముస్లింలు


కమ్మర్‌పల్లి మజీద్‌లో ఆధ్యాత్మిక బోధనల్లో పాల్గొన్న ముస్లింలు

కమ్మర్‌పల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ముస్లింల పవిత్రమాసం రంజాన్‌లో చేపట్టే ఉపవాస దీక్షలు నియమ నిష్ఠల మధ్య కొనసాగుతున్నాయి. ఈ నెల 2 నుంచి ప్రారంభమయిన ఈ ఉపవాస దీక్షలు ఈ నెల 30వ తేదీ రాత్రికి ముగుస్తాయి. షవ్వాల్ మాసం చంద్ర దర్శనంతో మార్చి 31న ముస్లింలు రంజాన్(ఈద్-ఉల్-పితర్) పర్వదినాన్ని జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ (ముస్లింల పవిత్రగ్రంథం) దివినుంచి భువికి పంపబడిందిగా విశ్వసిస్తూ అత్యంత పవిత్ర రాత్రిగా ముస్లింలు కొలిచే షబ్-ఏ ఖద్ర్ (జాగరణరాత్రి)ను అత్యంత భక్తిశ్రద్ధలతో దైవారాధనలో గడుపుతారు. రంజాన్ ప్రారంభంలో మొదలు పెట్టిన తరావినమాజ్‌లో దివ్యఖురాన్ పఠనం షబ్-ఏ- ఖద్ర్ రాత్రి నమాజుతో ముగుస్తుంది. రంజాన్ మాసంలో అన్నిరాత్రులకన్నా ఈ రాత్రిని శుభాలరాత్రిగా పరిగణిస్తారు. రంజాన్ మాసం ఆరంభం నుంచి చిన్నపెద్దల నమాజులతో మసీదులు, ముస్లింల ఇళ్లు దైవారాధనలతో కళకళలాడుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు పరస్పర ఇఫ్తార్ విందులలో పాల్గొంటున్నారు. దీక్షల విరమణ సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు వినియోగించడంతో వాటి ధరలు పెరిగి కొంత ఇబ్బందికరంగా మారింది. కాగా ముస్లింల ఇళ్లు, ఒక వైపు ఖురాన్ పఠనం మరో వైపు ఐదు పూటల నమాజ్ తరావి నమాజ్‌లతో దైవ భక్తితో కళకళలాడిపోతున్నాయి. రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం నుంచే ఎండలు దంచి కొట్టి దీక్షా పరులను కొంతమెర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అయినప్పటికీ ఉపవాస దీక్షా పరులు దైవారాధనలో ఇబ్బందులను సైతం లెక్కచేయ కుండా భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటున్నారు. ప్రతీ రోజు ఐదు పూటల నమాజ్‌లతో పాటు షానమాజ్ అనంతరం ప్రత్యేక తరావి నామాజ్‌లతో దైవారాధనలో కొనసాగుతున్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షలు


సుల్తాన్‌పేట్ గ్రామంలో హనుమాన్ స్వాముల పడిపూజ

మద్నూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో హనుమాన్ దీక్ష స్వాములు భక్తిశ్రద్ధలతో జై హనుమాన్.. జై జై హనుమాన్ అంటూ పూజలు నిర్వహిస్తున్నారు. సోమ వారం మండలంలోని సుల్తాన్‌పేట గ్రామంలో హనుమాన్ స్వాముల పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జై బోలో హనుమాన్ కి అంటూ నినాదాలు గ్రామంలో మారుమోగాయి. ఉమ్మడి మద్నూరు మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి హనుమాన్ స్వాములు పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 41 రోజులపాటు నిర్వహించే హనుమాన్ దీక్ష హనుమాన్ జయంతి రోజుతో ముగుస్తుంది అప్ప టివరకు స్వాములు ఆయా గ్రామాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొని దీక్షధారణలో ఉంటున్నారు. 41 రోజులు పూర్తికావడానికి ముందు కొండగట్టు అంజన్న దర్శనానికి ఇరుముడితో బయలుదేరి వెళ్లనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, హనుమాన్ స్వాములతో యువకులు భక్తి పారవశ్యంలో మునిగి పోవడంతో గ్రామాల్లో గతంలో లాగా గొడవలు, కొట్లాటలకు దూరంగా ఉంటూ భక్తి మార్గంలో నడుస్తు న్నారు. దీక్షా సమయంలో స్వామీజీల ప్రవచనాలతో యువకుల్లో మార్పు వస్తుందని వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెద్దమ్మ ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

● నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం


ఉత్సవాలకు రూ.10వేలు అందజేస్తున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

ధర్పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల పెద్ది రాజు సహిత పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఉత్సవాలకు గాను ధర్పల్లి మాజీఎంపీపీ ఇమ్మడి గోపి రూ.10వేల నగదును అందజేశారు. 20న పెద్దమ్మతల్లి దివ్యవైభవోపేత కల్యాణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అఖండ దీపారాధన, గణపతిపూజ, గౌరి పూజ, గోపూజ, నవగ్రహ అంకురార్పణ, అమ్మవారి మూలమంత్ర, శ్రీదుర్గ, నవదుర్గ హోమం ఉంటుందన్నారు. 21న శివసత్తుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 19న ఉదయం అమ్మవారి పందిరి, అభిషేకం, అలంకరణ, తీర్థప్రసాద వితరణ ఉంటుందని, సాయంత్రం 4గంటలకు పల్లకిసేవ, పెద్దమ్మతల్లి కళ్యాణోత్సవం జరుగుతుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకు పాత్రులు కావాలని ఆయన అన్నారు. 20న భక్తులు అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు కరువు!


పచ్చలనడ్కుడ - అక్లూర్ గ్రామాల మధ్య కోతకు గురైన రోడ్డు

వేల్పూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది వర్షాకాలంలో కురిసిన భారీవర్షాలకు మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామం నుంచి అక్లూర్, మోతె గ్రామాలకు వెళ్లే రోడ్డు కోతకు గురైంది. ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మతులు చేయడంలో ఆర్ అండ్‌బీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రాత్రి సమయంలో ఈ రోడ్డున వెళ్లే వాహన చోదకులు ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణాలకే ప్రమాదకరంగా ఉందని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులకు పతకాలు

● ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం

నాగిరెడ్డిపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యూనివర్సల్ 369 షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్‌లో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలో మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ కేజీబీవీ విద్యార్థిని తమ ప్రతిభను చాటి 17బంగారు పతకాలతో పాటు, ఛాంపియన్ షిప్ ట్రోఫీని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గీత తెలిపారు. జీఆర్, మెమోరియల్ థర్డ్ నేషనల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025కు గాను మేడ్చల్‌లో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలను నిర్వ హించారు. ఈ కరాటే పోటీల్లో పలు ప్రాంతాల నుంచి పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గోపాల్ పేట్ కేజీబీవీ పాఠశాలకు చెందిన 9వ తరగతికి చెందిన 17 మంది విద్యార్థినులు కరాటే పోటీల్లో పాల్గొని స్పారింగ్ విభాగంలో వీరు ఉత్తమ ప్రతిభను చాటి 17బంగారు పథకాలను సాధించి, ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ గీత తెలి పా రు. పాఠశాలకు చెందిన సునీత, వర్షిత, సుప్రియ, ప్రసన్న, ఎం. పూజ, డి. పూజ, అక్షర నిధి, హారిక, నీరజ, వనజ, విజయ, అరుణ, దివ్య, గీతిక, వైష్ణవి, అక్షయ, భూలీ విద్యార్థినీలు కరాటే పోటీల్లో గెలుపొంది బంగారు పతకాలను సాధించినట్లు ఆమె తెలిపారు. కరాటే పోటీలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి బంగారు పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యార్థిను లకు పాఠశాల ప్రిన్సిపాల్ గీత, పీఈటీ శోభ, కరాటే కోచ్ మంగలి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినులను అభినందించారు.

మొక్కల సంరక్షణకు చలువ పందిళ్లు

● నర్సరీల్లో ప్రత్యేక చర్యలు


ఏర్గట్లలో మొక్కల సంరక్షణకు ఏర్పాటు చేసిన షెడ్ నెట్లు

ఏర్గట్ల, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు పెరుగుతున్న ఎండ వేడిమి నుండి మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు అధికారులు సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. వన మహోత్సవంలో భాగంగా నర్సరీల్లో పెంచుతున్న మెక్కలను కాపాడేందుకు గాను చలువ పందిళ్ల (షెడ్ నెట్లు) వేశారు. అంతే కాక పెంచుతున్న మొక్కలను కాపాడేందుకు ఉపాధిహామీ సిబ్బంది పత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

● చలువ పందిళ్లు ఇలా..

వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా ఏర్గట్ల మండలంలోని ఎనిమిది గ్రామాలకు గాను గ్రామానికి ఏడు వేల చొప్పున మండలం 56 వేల మొక్కల లక్ష్యం నిర్ణయించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వన నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. అయితే పెంచుతున్న మొక్కలు ఎండిపోకండా నర్సరీల చుట్టూ ప్రత్యేకంగా స్తంభాలను ఏర్పాటు చేసి చలువ పందిళ్ళు వేశారు. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. ఉదయం 9 గంటలకు సిబ్బందితో మొక్కలకు నీళ్ళు పట్టిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో కూలీలు ఉపాధి పొందుతున్నారు. నీళ్ళు పోయడం, మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

● కార్యదర్శులకు భాధ్యతలు

నర్సరీల నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శిలకు అప్పగించింది. ప్రతి వన నర్సరీలో నీటి సదుపాయం ఏర్పాటు చేయడం, పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత కార్యదర్శిలదే. నర్సరీలపై నిర్వహణపై నిత్యం జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవో, ఎంపీవో, ఈజీఎస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వర్షాలు కురిస్తే జూన్ రెండో వారం వరకు వన మహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. నర్సరీల నిర్వహణకు ఎలాంటి లోపాలు లేకుండా చూస్తున్నారు.

● ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం



నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నాం. వేసవిలో ఎండ వేడిమికి మొక్కలు చనిపోకుండా పెంచిన ప్రతీ మొక్కను కాపాడాలనే ఉద్దేశంతో చలువ పందిళ్ళు ఏర్పాటు చేశాం.

- వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, ఏర్గట్ల

గోపాల్‌పేట్ పంచాయతీలో తైబజార్ వేలం పాట



తైబజార్ వేలం పాటను నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి

నాగిరెడ్డిపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ గ్రామ పంచాయతీలో 2025-26 సంవత్సరానికి గాను సోమవారం తైబజార్ వేలం పాటను పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య నిర్వహించారు. నాగిరెడ్డిపేట, గోపాల్‌పేట్, ఎల్లారెడ్డి ప్రాంతాలకు చెందిన ఐదుగురు సభ్యులు వేల రూపాయల చొప్పున డిపాజిట్ సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. అందరికంటే అధికంగా ఐదు లక్షల రూపాయల వేలం పాట పాడి నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కంచనపల్లి సాయిబాబా గౌడ్ తైబజార్‌ను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు వంజరి కిరణ్, షాహేద్, ఫరీద్, దుర్గేష్, మశ్చందర్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్, లక్ష్మీకాంతం, యాదగిరి, బాబురావు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి

● గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి



పరీక్షా ప్యాడ్‌లతో విద్యార్థులు, చైర్మన్

భిక్కనూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రానున్న పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జంగంపల్లి ఉన్నత పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ స్వామి, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, పాఠశాల హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ హరిప్రియ పాల్గొన్నారు.

బాన్సువాడ : మండలంలోని చిన్నరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గతంలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేసిన సంజీవ్ విద్యార్థులకు తనవంతుగా పరీక్షప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్కప్రవీణ్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, ఏపీసీ చైర్మన్ భారతి, గ్రామ నాయకులు మోహన్‌రెడ్డి, అంజయ్య, చంద్రశేఖర్ గౌడ్, విఠల్, బాపురెడ్డి, నరసింహారెడ్డి, ఫరీద్ పాల్గొన్నారు.

మాచారెడ్డి : పాల్వంచ మండలంలోని భవానిపేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆశనగర్ రమేష్‌గౌడ్ పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాలలో ఉన్న పదోతరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్యాడ్లను అందించారు. ప్రతి యేటా పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాష్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు శ్రీనివాస్,సాయాగౌడ్, మురళిగౌడ్, ఆనంద్, నిఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● ఎంఈవో నాగేశ్వర్‌రావుకు విద్యార్థి సంఘాల వినతి

బాన్సువాడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించాలని పలువురు కోరారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు ఆధ్వర్యంలో సోమవారం బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుంచి జరగబోయే టెన్త్‌పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని విద్యార్థులకు వారి పరీక్ష కేంద్రాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.

ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

బాన్సువాడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం డీఎల్‌పీవో సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు తప్పనిసరిగా ముగ్గువేసేటప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, అప్పుడే ఇండ్ల నిర్మాణం కోసం అర్హులని, బిల్లులు మంజూరవుతాయని, లేదంటే ఆలస్యమవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, జీపీ కార్యదర్శులు నవీన్ సృజన్ పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని బంగారుపల్లిలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు ముగ్గుపోశారు. జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ నిర్మాణ అధికారులు లబ్ధిదారులు అధికారులు సూచించిన విధంగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు.

బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న మాల్తుమ్మెద యువకులు

నాగిరెడ్డిపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపైన చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామానికి చెందిన యువకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో వాడవాడల బెల్ట్‌షాపులు వెలిశాయని, గ్రామంలో నాలుగు అక్రమ మద్యం బెల్ట్‌షాపులను పలువురు నిర్వహిస్తున్నట్టు వారు ఆరోపించారు. ఈ బెల్ట్‌షాపుల వల్ల గ్రామంలో గొడవలు, చోరీలు జరుగుతున్నాయని వారు తెలిపారు. గ్రామంలో బెల్ట్‌షాపులు ఉండటం వల్ల 14 సంవత్సరాలలోపు పిల్లల సైతం ఈ బెల్టుషాపుల్లో మద్యాన్ని కొనుగోలు చేసి, సేవిస్తూ మద్యానికి అలవాటు పడుతున్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

బీర్కూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లతో కలిసి భూమిపూజ చేశారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదుట గల రహదారిని సీసీ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం ఎనిమిది లక్షల నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శశికాంత్, సందీప్, ఆరీఫ్, రాజు, సత్యనారాయణ ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఆశావర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

బీర్కూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం నెరవేర్చాలని ఆశావర్కర్లు కోరారు. సోమవారం ఆశావర్కర్లు తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చుతామని హామీఇచ్చి ఇప్పటి వరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల డిమాండ్లన్నింటినీ నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బాన్సువాడ : ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సోమవారం బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయికి పట్టణ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశవర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఎండీ ఖలీల్ మాట్లాడుతూ ఆశవర్కర్ల కనీస వేతనం 18 వేలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వినతిపత్రం ఇచ్చామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ పద్మ వరలక్ష్మి సుమలత గంగామని తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ప్రభుత్వ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశవర్కర్లకు 18 వేల గౌరవ వేతనం, పదోన్నతి, ఉద్యోగభద్రత కల్పించాలని సోమవారం ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ చరణ్‌సింగ్‌కు ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎన్‌ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్‌ఎం పోస్టుల్లో ప్రమోషన్ వెయిటేజ్ మార్కులు కల్పించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

● అధికారులకు వినతి



బాన్సువాడలో సబ్‌కలెక్టర్‌కి వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారమేది?

(5వ పేజీ తరువాయి)

ముందుగా సిబ్బందిని కలవాలి. అదేవిధంగా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సంబంధిత శాఖ అధికారులకు రిఫర్‌చేసిన వాటిని పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

● ఎన్ని కార్యాలయాలు తిరిగినా పట్టాపాస్‌పుస్తకం రావడం లేదు

- రాజు, లంబాడి జమ్లి, ఎల్పుగొండ

పాల్వంచ మండలం ఎల్పుగొండ గ్రామ శివారులో భూమి ఉంది. వారసత్వంగా వచ్చిన భూమికి నూతన పాస్‌బుక్ రాలేదు. మండల, డివిజన్ కార్యాలయాలు తిరిగిన పట్టా పాస్ పుస్తకం అందలేదు. కలెక్టర్‌కైన నా గోడును విన్నవించుకొని నూతన పట్టాపాస్‌పుస్తకాలు అందిస్తారామోనని ప్రజావాణికి వచ్చాను.

● డబుల్‌బెడ్‌రూంకోసం పలుమార్లు వచ్చినా న్యాయం జరగలేదు

- నాగరాజు, ఎల్లారెడ్డి

నాకు రెండుకాళ్లు లేవు. ఇళ్లు లేక కిరాయి ఇంట్లో ఉంటూ వచ్చిన ఫించన్ డబ్బులతో కిరాయి కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాను. పలుమార్లు తనకు డబుల్‌బెడ్‌రూం అందించాలని ప్రజావాణికి వచ్చాను అయిన నాకు సరైన న్యాయం జరగలేదు. మరోమారు కలెక్టర్‌ను కలిసి తనపై దయచూపాలని కోరాను. వికలాంగుడైన నాకు కలెక్టర్ దయతలిచి డబుల్‌బెడ్‌రూం ఇప్పించేలా చూడాలి.

● పట్టాలో పేరుమార్పునకు తిరగని కార్యాలయం లేదు

- సాయి, గాంధారి

నా పేరు సాయి గాంధారి మండల కేంద్రానికి చెందిన వాడను. నా తండ్రి కిషన్ మరణించగా ఆయన పేరుమీద ఉన్న 4 గుంటల భూమిని నా తల్లిపేరుమీదకు మార్చాలని 2021 నుంచి అన్నికార్యాలయాలను తిరుగుతునే ఉన్నాను. ఎన్నిసారు అధికారులక్లు విన్నవించిన నాకు తగిన న్యాయం జరగడంలేదు. ఇప్పటికైన కలెక్టర్ తగిన న్యాయం చేయాలి.

రాష్ట్ర సరిహద్దుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

(5వ పేజీ తరువాయి)

పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో చేసే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఈ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు సూచించారు. 100 కాల్ రాగానే పోలీసులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు తెలుసుకొని బాధ్యతలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. రాత్రి వేళ గ్రామాలలో పెట్రోలింగ్ ముమ్మరం చేసి ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు ఫేక్ నంబర్లు కలిగిన వాహనాలను గుర్తించి ప్లేట్ నంబర్లు మార్చారా అనేది గుర్తించాలని ఆయన అన్నారు. ఫేక్ నంబర్లు ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న సీసీ కెమెరాలపై దృశ్యారించి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. సీసీ కెమెరాలు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన తెలిపారు. విధి నిర్వహణ పోలీసులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని ఆయన అన్నారు. వాహనాల తనిఖీల చేసేటప్పుడు ఇష్ట రాజ్యాంగ వివరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పోలీసుల పనితీరు పట్ల సంతృప్తి చేశారు. ఆయన వెంట బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ, సీఐ రాజేష్, స్థానిక ఎస్సై శివకుమార్ ఉన్నారు.

పెద్దకొడప్‌గల్ : పెద్దకొడప్‌గల్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తగా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత పోలీస్‌స్టేషన్‌కు మొదటిసారి వచ్చారు. పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని, విధులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పోలీసుస్టేషన్‌లో పని చేసే సిబ్బందితో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో బాన్స్‌వాడ డీఎస్పీ సత్యనారాయణ, బిచ్కుంద సీఐ నరేష్, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పిట్లం : కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు, గదులను, పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం పిట్లం పోలీస్‌స్టేషన్‌లో ఎల్లవేళలా గట్టి నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు, రికార్డ్‌లు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని పలు అంశాలపై పోలీసులతో చర్చించారు. ఆయన వెంట బానువాడ డీఎస్పీ సత్యనారాయణ ఉన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గాంధారి,మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని చద్మల్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో జిల్లా కళాబృందంతో సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. డ్రగ్స్ సైబర్ క్రైమ్‌ల వల కలిగే నష్టాలను వివరించారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ 1930కు సంప్రదించాలని, అత్యవసర నంబర్లను, ప్రతిమహిళ ఫోన్‌లో టీసేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుల పట్ల దృష్టిపెట్టి ఉన్నత స్థానాలకు వెళ్లే విధంగా ఉండాలని సూచించారు. పోటీ ప్రపంచంలో మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో విజయవంతంగా ముందుకు వెళ్లవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కళాబృందం ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, గాంధారి పోలీసు సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

గాంధారి,మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు ప్రజలకు ఇంటింటికి వెళ్లి చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ తూర్పురాజు, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఆకుల లక్ష్మన్, బాలయ్య, బాలరాజు, లైన్‌రమేష్, బాబా,శంకర్, రవి, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

నసురుల్లాబాద్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన కొత్తకొండ శ్రీనివాస్ (53) అనే వ్యక్తి నసురుల్లాబాద్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... శుక్రవారం నుంచి శ్రీనివాస్ కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు వెతికారు. సోమవారం ఉదయం నసురుల్లాబాద్ చెరువులో మృతదేహం కనిపించింది. గతంలో విరిగిన కాలు తీవ్రంగా నొప్పి వేయడంతో ఆ బాధ భరించలేక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పేర్కొన్నారు. అతని భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు

పెద్ద కొడప్‌గల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధులకు సంబంధించిన నిధులతో పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో సీసీ రహదారి నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం నిధులు 30 లక్షల రూపాయలతో పాపనేశ్వర ఆలయం నుంచి 161వ జాతీయ రహదారి వరకు సీసీ రహదారి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మిగతా మండలాల కంటే పెద్ద కొడప్‌గల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు అధికంగా వచ్చాయని, వీటితో మండలంలోని ఆయా గ్రామాలలో సీసీ రహదారి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాలను గుర్తించి సిసి రహదారి పనులు చేపడుతున్నామని తెలిపారు.

మహిళను మోసగించిన నిందితుల అరెస్టు

నిజాంసాగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ బస్‌స్టేషన్ ఎదుట ఓ మహిళను మోసం చేసిన కేసులో నిందితులను అరెస్ట్ చేశారు. నిజాంసాగర్ పోలీసులకు సంగారెడ్డి జిల్లా కాల్లేరు మండలం మారేడి గ్రామానికి చెందిన మేతరి భూమవ్వ ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేశారు. ఈనెల 15వ తేదీన మేతరి భూమవ్వ అచ్చంపేట గ్రామంలో కూతురు వద్దకు నిజాంసాగర్‌కు వచ్చింది. బస్టాండ్ ఎదుట అచ్చంపేటకు వెళ్లేందుకు ఆటోకోసం ఎదురుచూస్తూ ఉంది. అంతలో ఆటోలో ఓ మహిళతో వచ్చిన ఓ వ్యక్తి మేతరి భూమవ్వను అచ్చంపేటలో దింపుతామని నమ్మబలికాడు. ఆటోలో ఎక్కించుకొని ప్రయాణమయ్యారు. సంగారెడ్డి జిల్లా బాచుపల్లి గ్రామ శివారులో ఆమె ఒంటిపై ఉన్న ఆభరణాలు దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపారు. నిజాంసాగర్ మండలం బొగ్గుగుడిశా కూడలిలో నిందితులు జాక్సన్ సుందర్ రాజు, వడ్డే లక్ష్మిలను పట్టుకున్నట్లు బాన్సువాడ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ రాజేష్ సోమవారం వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నిజాంసాగర్ ఎస్ఐ, కానిస్టేబుళ్లు, శ్యామ్, మహేష్ లను బాన్సువాడ సీఐ అభినందించారు.



నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

అగ్నిప్రమాద బాధితులకు ఇళ్లు కేటాయించాలి

బీర్కూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌లను కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బాధితులను ఆదుకోవాలని తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని దళితవాడలో గత నెల 27న విద్యుదాఘాతం సంభవించి మూడు ఇళ్ళు దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదంలో పిడుగు సాయవ్వ, పిడుగు శాంతవ్వ, పిడుగు గంగవ్వల ఇళ్ళు పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయారని తెలిపారు. బాధితులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు, పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్‌లలో బాధితులకు ఇళ్ళు కేటాయించాలని, తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగేళ్ళ సాయి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి యోగేష్, బీజేపీ సీనియర్ నాయకులు హన్మాండ్లు, నూకల రాము తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భిక్కనూరులో గర్భిణులకు వైద్య పరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి యేమిమా, వైద్యురాలు దివ్య గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యాధికారిణీ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో వెంకట రమణ పాల్గొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారిణీ యేమిమా అన్నారు. శుభ్రమైన నీటిని తాగాలన్నారు. ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఓఆర్ఎస్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.

'అనుమతి లేని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలి'



దోమకొండలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తును అందజేస్తున్న దృశ్యం

దోమకొండ, మార్చి 17(ఆంధ్రజ్యోతిన): ఇంటి స్థలం, అనుమతి లేని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఆన్‌లైన్ ద్వారా రూ.వేయి చెల్లించి దరఖాస్తు చేసుకున్నారో వారు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. మార్చి 31 లోగా ఫీజు చెల్లిస్తే వారికి 25 శాతం తగ్గింపుతో క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని సూచించారు. ఫీజు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు గ్రామ పంచాయతీలో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు అద్దాల పంపిణీ

బాన్సువాడటౌన్ , మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ కొనబాన్సువాడ పాఠశాలలో 15 మంది విద్యార్థులకు అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా అద్దాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ సంధ్య, వసంత్‌కుమార్ తదితరులున్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

మద్నూర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం పాఠశాల వార్షికోత్సవం, వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల నోడల్ అధికారి మల్లేశం మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్ష బాగా రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పాఠశాల పేరు నిలబెట్టాలని వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగనాథ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'కార్మికులు లేబర్ కార్డు పొందాలి'

బాన్సువాడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డు తప్పకుండా పొందాలని బిల్డింగ్ వర్కర్స్ ఏఐటీయూసీ నాయకులు దుబాస్‌రాములు తెలిపారు. సోమవారం బాన్సువాడ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాన్సువాడ కార్మికశాఖ పరిధిలోని, బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, పిట్లం నిజాంసాగర్, మహమ్మద్‌నగర్, బిచ్కుంద, పెద్దకొడప్‌గల్, మద్నూర్, డోంగ్లి, జుక్కల్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ తదితర మండలాలకు చెందిన భవన, ఇతర నిర్మాణారంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ లేబర్‌కార్డు పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తోటపల్లి శ్రీనివాస్, కమ్మరి రాములు, ఆగమయ్య, సాయిలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మాచారెడ్డి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): పాల్వంచ గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,338, 4 సెల్‌ఫోన్‌లు, 2 బైకులు సీజ్ చేశారని తెలిపారు. పేకాట ఆడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి కల్యాణం



కల్యాణ కార్యక్రమం చేపడుతున్న అర్చకులు

కామారెడ్డిటౌన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జయశంకర్ కాలనీలో గల గౌరిసమేత ఓంకారేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అవినాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ ఆవరణలో శివపార్వతుల కల్యాణం ఆలయకమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి ఒక లింగాయత్‌లు తమ ఇంట్లో లింగపూజ చేసుకోవాలని తెలిపారు. శివపార్వతులకు మహిళలు ఓడిబియ్యం పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు కదుల ప్రభాకర్, కంది శివరాములు, పట్టంశెట్టి శ్రీనివాస్, మాదం శెట్టి ఆంజనేయులు, జీవన్‌దేశాయ్, పటేల్‌రాజు, సంగమేశ్వర్, ఆంజనేయులు, స్వామి, మారుతి, ఇంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

బాన్సువాడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు గ్రామస్తులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మస్థాపనకు ఛత్రపతి శివాజీ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కింగ్‌స్టన్
ప్రియా 70 - రిటర్న్ ఆఫ్ దా డ్రాగన్
ప్రియా 35 - చావా

బాన్సువాడ

మహేశ్వరి - మజాకా
వెంకటేశ్వర - దిల్‌రూబా

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

